## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రీబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 92 ఎడిటర్ :మెనుగొండ సతీష్ ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### ఫరీదాబాద్‌లో

## అర్ధరాత్రి పేలుడు

- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

- మొత్తం 9మంది మృత్యువాత



(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, నవంబర్ 15 : జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

2 లో

### బీహార్ నేడు

# ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ



(ఆకాంక్ష న్యూస్)

నర్మదా, నవంబర్15 : వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని

2 లో



### రాహుల్ గాంధీని కలిసిన

## సీఎం రేవంత్ రెడ్డి బృందం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆపార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలోరాష్ట్ర రాజకీయ పరిస్థితులపైచర్చకువచ్చినట్లు గా తెలుస్తోంది.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : గచ్చిబౌలి ఐఎస్బీలో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో

2 లో

### బీఆర్ఎస్ ఓటమికి

## హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా..





మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే

2 లో

## ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై



- జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ బలం లేదు
- నవీన్ యాదవ్ హవానే ఎక్కువ నడిచింది
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి

2 లో



## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్? మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే

2 లో

### విజయం తలకెక్కి

## రెచ్చిపోతున్నారు

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో

2 లో

### ఆదివాసీ స్వేచ్ఛా హక్కుల

## సింహగర్జన బిర్సా ముండా

- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- భద్రాచలంలో ఘనంగా బిర్సా ముండా జయంతి
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు



(ఆకాంక్ష న్యూస్)

భద్రాచలం, నవంబర్ 15 : గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి, ఆదివాసీ స్వేచ్ఛా హక్కుల సింహగర్జన బిర్సముండా అని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు, లింగ మార్పిడి సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. "అణచివేతకు లొంగొద్దు-స్వాభిమానాన్ని రక్షించు, సంస్కృతిని కాపాడు-హక్కుల కోసం గళం విప్పు ఐక్యతే శక్తి" అని బిర్సా ముండా మనకు నేర్పించారని ఆయన చెప్పారు. శనివారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణం లోని గిరిజన భవనంలో రాష్ట్రస్థాయి జన్ జాతీయ గౌరవ దివస్, 150 జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి వెలిగించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి, తెలంగాణ గీతం ఆలపించారు.

2 లో

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

**- మరింత పారదర్శకంగా పని చేయాలి**
**- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్**
**- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి**
**- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?**

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 15 : ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

## అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

**- రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

## కూరగాయల సాగుకు ప్రోత్సహం

**- కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు**
**- రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ**
**- రాష్ట ప్రభుత్వం కీలక అడుగులు!**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్15 : రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%-%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

**- లొంగిపోయిన కీలక నేత ఆజాద్**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 15 : మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

**- సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి**
**- బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్ 14 : హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

మొదటిపేజీ తరువాయి

ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

మొదటిపేజీ తరువాయి

సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

## ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బీఆర్‌ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

మొదటిపేజీ తరువాయి

అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్‌ఎస్ (%దీ=ూ%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్‌ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్‌ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్‌ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి

నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్‌ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%-%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%-%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

మొదటిపేజీ తరువాయి

అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# పెద్దపల్లిలో నవంబర్ 19న జాబ్ మేళా

**– జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్**

పెద్దపల్లిటౌన్ నవంబర్ 15(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నవంబర్ 19న బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.నూతన కలెక్టర్ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా ఉపాధి కార్యాలయం రూమ్ నం. 225 వద్ద ఉదయం 11 గంటలకు ఈ జాబ్ మేళా ప్రారంభంకానుంది. కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఖాళీగా ఉన్న 67 పోస్టులను ఈ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు 4, హెచ్.ఆర్. 2, ఆఫీస్ బాయ్ 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమా, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు బీఎస్సీ అగ్రికల్చర్, హెచ్.ఆర్ ఉద్యోగాలకు ఎంబీఏ, ఆఫీస్ బాయ్ పోస్టులకు పదవ తరగతి విద్యార్హతలు కలిగిన వారు అర్హులని రాజశేఖర్ తెలిపారు.అభ్యర్థులు నవంబర్ 19న ఉదయం 11 గంటలకు తమ విద్యాసంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో హాజరై పేరు నమోదు చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.

# నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు

**– 72 వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..**

పెద్దపల్లిబ్యూరో.నవంబర్,-15(ఆకాంక్ష) : నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు ఒక్కో అంశంతో నిర్వహించబడతాయని తెలిపారు. నవంబర్14న కార్య కలాపాల సామర్ధ్యం, బాధ్యత, పారదర్శకతను పెంపొందించడానికి డిజిటలైజేషన్ ప్రోత్సాహం, నవంబర్15న త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయం-పరిశోధన, శిక్షణ ద్వారా సహకార విద్య పరివర్తన నిర్వహిస్తామని అన్నారు.నవంబర్16న సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం నవంబర్17న భారతదేశ సహకార సంస్థలకు జాతీయ సహకార విధాన వ్యవస్థ, నిర్మాణాత్మక ఆచరణ ఉంటుందని తెలిపారు. నవంబర్18న సహకార వ్యవసాయక ద్వారా హస్తకళలు, చేనేత, కార్మిక, మత్స్య సంపదతో సహా యువత, మహిళలు బలహీన వర్గాల సాధికారత సాధించాలని అన్నారు. నవంబర్19న టూరిజం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ రంగాలలో సహకార సంస్థలు-కిచెన్ వంటి కొత్త రంగాల్లో సహకార సంఘాల విస్తరణ, నవంబర్ 20న ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి స్కూల్ విద్యార్థుల జకోటియా కవర్ ఫ్యాక్టరీ సందర్శనం



పెద్దపల్లిటౌన్.నవంబర్15(ఆకాంక్ష) : గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు జకోటియా కవర్ ఫ్యాక్టరీని సందర్శించి పరిశ్రమలకు అవసరమైన కవర్ల తయారీ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేశారు. అల్ట్రాటెక్ వంటి సంస్థల కోసం తయారు చేసే కవర్లు, రైస్ బ్యాగులు, అలాగే వివిధ రకాల ఇండస్ట్రియల్ కవర్లు ఎలా రూపుదిద్దుకుంటాయో పిల్లలు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశ్రమ దర్శనంలో భాగంగా విద్యార్థులు ముడి పదార్థాల వాడకం, కటింగ్, ప్రింటింగ్, స్టిచింగ్, లామినేషన్, చివరి దశ ప్యాకింగ్ వంటి మొత్తం తయారీ ప్రక్రియను నిశితంగా గమనించారు. ఫ్యాక్టరీ సిబ్బంది విద్యార్థులకు యంత్రాల పని విధానం మరియు ఉత్పత్తి నాణ్యత నియంత్రణపై వివరించారు.ఈ సందర్శనం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానం పొందడం విశేషం. పరిశ్రమల పని తీరు, ఉత్పత్తి దశలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించడంలో ఈ ఫ్యాక్టరీ ట్రిప్ ఎంతో ఉపయోగపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.గాయత్రి విద్యానికేతన్ స్కూల్ నిర్వహించిన ఈ విద్యా యాత్ర విద్యార్థుల్లో పరిశ్రమలపై ఆసక్తిని పెంచింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన ఐఎన్టీయూసీ సీనియర్ నాయకుడు బాబర్ సలీం పాషా



గోదావరిఖని. నవంబర్ 15(ఆకాంక్ష) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సాధించేందుకు కీలకపాత్ర పోషించిన ఐఎన్టీయూసీ సీనియర్ నాయకుడు బాబర్ సలీం పాషా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శేక్‌పేట్ ప్రాంతంలో మూడు డివిజన్లకు ఇన్‌ఛార్జిగా పనిచేస్తూ, భారీ మెజార్టీ సాధించేందుకు తనదైన శైలిలో టీమ్‌ను నడిపించిన బాబర్ సలీం పాషా చేసిన కృషిని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉప ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థికి అనుకూల వాతావరణం సృష్టించడంలో, ప్రజల్లో కాంగ్రెస్ బలాన్ని మరింత పెంపొందించడంలో ఆయన చేసిన శ్రమను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఐఎన్టీయూసీ పార్టీ బలం, కార్మిక శక్తి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి మీరు చేసిన సేవ విశేషం. శేక్‌పేట్ ప్రాంతంలో వచ్చిన భారీ మెజార్టీ మీ కృషికి నిదర్శనం" అని బాబర్ సలీం పాషాను అభినందించారు. సీఎంను కలిసి మాట్లాడిన సందర్భంగా బాబర్ సలీం పాషా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి శేక్‌పేట్ ప్రజలు చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు. ప్రజల కోసం, పార్టీ కోసం ఇదే ఉత్సాహంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానిక నాయకులు కోండ్ర వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఎన్నికల సమయంలో తమకు అందించిన ప్రతి సహకారం పట్ల ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయానికి గ్రౌండ్ స్థాయిలో కష్టపడి పనిచేసిన నాయకుల్లో బాబర్ సలీం పాషా పేరు ముందువరుసలో నిలిచిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి.


# తక్దీర్ అలీకి 'సితార విశిష్ట సేవ రత్న' పురస్కారం



పెద్దపల్లిటౌన్,నవంబర్15(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాకు చెందిన అసోసియేషన్ పీపుల్ ఫర్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ తక్దీర్ అలీ సితార విశిష్ట సేవ రత్న పురస్కారాన్ని అందుకున్నారు.నెల్లూరులో సితార ఎంటర్టైన్మెంట్స్, ఏపీహెచ్ఆర్సీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ద్వితీయ వార్షికోత్సవంలో సితార ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ అధినేత కుమార్, ఏపీహెచ్ఆర్సీ చైర్మన్ నడిమింటి చంద్రకళా రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు.తెలంగాణ రాష్ట్రంలో పేద,బడుగు,బలహీన వర్గాల కోసం, ముఖ్యంగా మహిళా సమస్యల పరిష్కారానికి తక్దీర్ అలీ చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా తక్దీర్ అలీ తన సేవలను గుర్తించి సేవారత్న పురస్కారాన్ని అందించిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కుమార్,నడిమింటి చంద్రకళా రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ గోవిందరాజుల స్వామి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, భాగవతారిని నాగరత్నమ్మ,25 కళా సంఘాల అధినేత అమరావతి కృష్ణారెడ్డి,పలువురు ప్రముఖులు, వక్తలు, అసోసియేషన్ నేతలు,సభ్యులు తక్దీర్ అలీని అవార్డుతో పాటు పుష్పగుచ్ఛాలని అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు.తక్దీర్ అలీ మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఢిల్లీ తలుపులు తట్టిన గోదావరిఖని మైసమ్మ తల్లి

**– 46 మైసమ్మ గుడుల కూల్చివేతపై బిజెపి ఫిర్యాదు**




గోదావరిఖని. నవంబర్ 15(ఆకాంక్ష) : గోదావరిఖని ప్రాంతంలో ఇటీవల మైసమ్మ గుడులపై జరిగిన కూల్చివేత దాడి ఘటన తీవ్ర వివాదానికి దారి తీసింది. ఆ ప్రక్రియలో 46 మైసమ్మ గుడులు కూల్చి వేయబడటంతో, స్థానిక హిందూ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై బిజెపి పార్టీ తమ ఆగ్రహాన్ని ప్రకటిస్తూ, న్యాయపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుతం, గోదావరిఖని ప్రాంతంలోని ఈ ఉద్రిక్తతపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేందుకు నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో, ఈ ఘటనపై లోక్ పాల్ ఆఫ్ ఇండియా,మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అండ్ పబ్లిక్ గ్రీవియెన్సెస్, సెంట్రలైజ్ పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (%జా+=కాంమీ%) కు ఫిర్యాదు చేయడం జరిగింది.అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ చీఫ్ సెక్రటరీ లకు కూడా ఫిర్యాదులు సమర్పించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యవహారంలో బిజెపి నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కోమల మహేష్, సుల్వ లక్ష్మీ నరసయ్య, ఐత పవన్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, హిందూ సమాజానికి భవిష్యత్తులో మరింత నష్టాన్ని కలిగించడానికి కాకుండా, ఈ అధికారులపై చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. అవసరమైతే వన్ టౌన్, %బ్రీజు% పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే, గౌరవ హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో, బిజెపి నేతలు తాము తీసుకునే కట్టుదిట్టమైన చర్యలను ప్రకటించిన నేపథ్యంలో, ఈ వ్యవహారం మరింత ఉత్కంఠను పుట్టిస్తోంది. మరిన్ని వివరాల కోసం, తదుపరి అధికారిక ప్రకటనలను మేము పత్రికలో వెల్లడిస్తాము.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రి వితరణ

మంథని. నవంబర్ 15(ఆకాంక్ష) : మంథని మండలం ఆరెంద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రి వితరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్, హౌస్ రిప్రెజెంటేషన్ బ్యాడ్జ్ లు, స్పోర్ట్స్ టీషర్ట్ లు మరియు ప్యాంట్ లు వితరించబడినాయి. ఈ కార్యక్రమం సామాజిక సేవా దృక్పథంతో కొనసాగుతుంది మరియు దీనిలో భాగంగా దాతల సహకారం పొందబడింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-ఆరెంద ప్రధానోపాధ్యాయులు కే.శే. ఈదులపల్లి విజయలక్ష్మి స్మారకార్థం ఈ సామగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మా తండ్రి కీ.శే. ఈదులపల్లి సత్యనారాయణ రావు జ్ఞాపకార్థం, గతంలో చిల్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా వివిధ సామాగ్రి మరియు ఉపకరణాలు వితరించాను. అలాగే, ఇప్పుడు మా తల్లి విజయలక్ష్మి పేరిట ఆరెంద పాఠశాలలో ఇలాంటి సామాగ్రి వితరణ చేస్తున్నందుకు గర్వంగా భావిస్తున్నాను" అన్నారు. పేద విద్యార్థులకు ఇట్టి సహాయాన్ని అందించడం తనకు సంతృప్తికరంగా, సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ వితరణ కార్యక్రమం విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి మల్లయ్య, ఉపాధ్యాయులు బి శ్రీలత, సువార్త, శ్రీవాణి, గియాజుద్దీన్, సహేందర్, మమత, జి శ్రీలత, అమన్, ఏ ఏ పి సి చైర్మన్ ప్రేమలత, గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

# అష్టోత్తర శతనామ (108) భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం




మంథని.నవంబర్15(ఆకాంక్ష):కార్తీకమాసం సందర్భంగా మంథని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు అష్టోత్తర శతనామ (108) భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు జైశ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ సృష్టికర్త శ్రీ కొత్త శ్రీనివాస్ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరినామ స్మరణ చేసి ఆ లక్ష్మీ నారాయణ స్వామి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న జై శ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ ప్రధాన నిర్వాహకులు కవి రచయిత గాయకులు ఇన్స్ట్రక్టర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారం దాతలు భక్తులు గాయనీ గాయకులు పాల్గొననున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్

జనగామ జిల్లా/పాలకుర్తి, నవంబర్ 15 (ఆకాంక్ష న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో తేదీ 16 నవంబర్ 2025, ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ నరేష్ మరియు డాక్టర్ హరిత గారి పర్యవేక్షణలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్, బిపి స్క్రీనింగ్ నిర్వహించ బడుతుంది. మధుమేహ నిర్ధారణకు సంబంధించి ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి నిర్వహిస్తున్నారు.

# ఎపిహెచ్ఆర్సి జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా కళ్యాణ్



పెద్దపల్లిటౌన్.నవంబర్15(ఆకాంక్ష) : ఎపిహెచ్ఆర్సి చైర్మన్ అండ్ ఫౌండర్,జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి నడిమింటి చంద్రకళా రెడ్డి ఆదేశాల మేరకు అసోసియేషన్ ఫర్ పీపుల్ ఫర్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ పెద్దపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా సిలారపు కళ్యాణ్ ను నియమించినట్లు ఏపీహెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ తక్ధీర్ ఆలీ ప్రకటించారు.కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించిన అసోసియేషన్ ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిలారపు కళ్యాణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ,వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అసోసియేషన్‌ను అంచలంచెలుగా బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ప్రజల కష్టనష్టాలను,సమస్యలను తెలుసుకుని,వాటిని అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లి,రాష్ట్ర కార్యవర్గం సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు తక్ధీర్ ఆలీకి,జాతీయ అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డికి,ఇతర రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులకు అసోసియేషన్ నేతలకు కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా నియమితులైన సిలారపు కళ్యాణ్ కు పలువురు కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు 30 కోట్ల మంజూరు



మెదక్. నవంబర్ 15(ఆకాంక్ష) :మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యాచరణలో మరో ముఖ్యమైన అడుగు ముందుకు పడింది. పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ, మౌలిక సదుపాయాల బలోపేతం కోసం సుమారు ?30 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు సంబంధిత శాఖలు అధికారికంగా తెలియజేశాయి. ఈ నిధుల ఆమోదంతో మెదక్ పట్టణంలో అనేక కీలక పనులు ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి.స్థానిక ప్రజలు, వ్యాపార వేత్తలు, సంఘ ప్రతినిధులు ఈ పురోగతిని హర్షంగా స్వాగతిస్తూ, ముఖ్యంగా ఈ కార్యక్రమాల రూపకల్పన, అనుసరణ, అనుమతుల పొందడంలో మ్యానంపల్లి రోహిత్ చురుకైన నాయకత్వం, పట్టుదల ప్రధాన కారణమని అభినందిస్తున్నారు. పట్టణంలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, సాధ్యసాధ్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు మునిసిపల్ వర్గాలు పేర్కొంటున్నాయి.మెదక్ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్నేళ్లుగా వేగంగా విస్తరిస్తున్న జనాభా, పెరుగుతున్న అవసరాలు, కొత్త ప్రాంతాల కలయికతో ప్రజా సదుపాయాలపై ఒత్తిడి అధికమైంది. ఈ నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, పానీయ జల సరఫరా, వీధి దీపాలు, ప్రజా వినియోగ భవనాల నిర్మాణం వంటి పునాది పనులకు ఈ నిధులు కీలకమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.పట్టణ అభివృద్ధి పనులు త్వరితగతిన మలుపుతిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ప్రాజెక్టుల టెండర్ ప్రక్రియ పూర్తై, దశలవారీగా పనులు ప్రారంభమవుతాయని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా పాతబస్తీ ప్రాంతాలు, కొత్త కాలనీలు, రహదారి విస్తరణ అవసరాలున్న ప్రధాన కూడళ్ళ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం.స్థానిక నివాసితులు మాట్లాడుతూ..మెదక్ పట్టణం అభివృద్ధి దిశగా సాగుతున్న తీరు అభినందనీయం. 30 కోట్లు మంజూరు కావడం సాధారణ విషయం కాదు. ఇది నాయకత్వం కష్టపడితేనే సాధ్యం అని అన్నారు. ఇలాంటి నిధులు రావడంతో పాత సమస్యలు పరిష్కారం అవుతాయని, నీటి సరఫరా, శుభ్రత, రోడ్ల పరిస్థితి గణనీయంగా మెరుగు పడుతాయని ఆశిస్తున్నాం అని మరికొందరు పేర్కొన్నారు.ఇక భవిష్యత్ ప్రణాళికల్లో పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ, డిజిటల్ మునిసిపల్ సేవలు, మల్టిలేయర్ పార్కింగ్ వ్యవస్థల ఏర్పాటు వంటి ఆధునిక కాన్సెప్ట్ లు కూడా ఉండనున్నట్లు వర్గాలు సూచిస్తున్నాయి. ఈ నిధుల వినియోగం పారదర్శకంగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొనసాగాలని స్థానికులు కోరుతున్నారు.మొత్తంగా, మెదక్ పట్టణం అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టినట్టు కనిపిస్తోంది. నిధుల మంజూరు ప్రజల్లో ఆనందాన్ని నింపింది. రాబోయే నెలల్లో ఈ పనుల ఫలితాలు కనిపిస్తాయన్న నమ్మకంతో ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# బీసీలకు సంపూర్ణ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే

## - న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



హైదరాబాద్ నవంబర్ 15 (ఆకాంక్ష) : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల లో ఘనవిజయం సాధించిన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ హృదయ పూర్వక అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప( బై )ఎన్నికల్లో బీసీలకు చట్టసభల్లో పంపించాలనే ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ ను బరిలో దింపి జూబ్లీహిల్స్ ఓటర్ మహాశయులకు కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యత గురించి తెలియజేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులను, ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పనిచేసేలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం కైవసం చేసుకోవడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ నాయకులు ఇంచార్జ్ ఉపాధ్యక్షులు కుమార్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దయానంద్ , కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహిళ కార్యకర్తలు, సంగారెడ్డి బీసీ సంఘం నాయకులు జి శంకర్ గౌడ్, హ్యూమన్ రైట్స్ సదాశివపేట డైరెక్టర్ రుద్ర శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కలెక్టరేట్ ముట్టడి




పెద్దపల్లిటౌన్. నవంబర్ 15(ఆకాంక్ష) : మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని పెద్దపల్లి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పూసాల రమేష్, ప్రభుత్వాలు మారినా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు మాత్రం ఎలాంటి మార్పు లేకుండా పెరిగిపోతున్నాయన్నారు. గత ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంలో విఫలమైందని, కొత్తగా వచ్చిన ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో నిత్యావసర సరుకులు అందిస్తున్న విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా ప్రభుత్వం అవసరమైన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వర్కర్లను అధికారికంగా 'కార్మికుల'గా గుర్తించి నెలకు పదివేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పిల్లలకు పాఠశాలల్లో పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమ జీవనోపాధి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అగమ్యగోచరంగా మారిందని వాపోయారు. తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో నేటి నుండి నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో మేకల యశోద, రాధమ్మ, లావణ్య, కళావతి, జుబేదా తదితరులు సహా జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా భోజన కార్మికులు పాల్గొన్నారు.

# 16 న జరిగే బీసీల న్యాయసాదన దీక్షను విజయవంతం చేయాలి

## - బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య



హైదరాబాద్ నవంబర్ 15(ఆకాంక్ష) : బీసీల న్యాయసాదన దీక్షను విజయవంతం చేయలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం కచిగుడలో మీడియా సమావేశం లో మాట్లడుతూ బీసీల న్యాయసాదన కోసం ఈ నెల 16 రాష్ట వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలో బీసీల న్యాయసాదన దీక్షలు నిర్వహిస్తున్నట్లు తిలిపారు ఇందులో బాగంగా ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నతులు తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లాలని డిమాండ్ చేసారు.లేని పక్షం లో బీసీ ఉద్యమన్నీ బలోపేతం చేస్తామని హెచ్చరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యకుడు బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీసీ జీవిసి చైర్మన్ ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. 77 సంవత్సరాల స్వాతంత్ర తర్వాత కూడా మెజారిటీ ప్రజలైన బీసీలకు న్యాయం జరగడం లేదు. రాజ్యాంగాన్ని 130 సార్లు సవరణ చేశారు. మెజారిటీ ప్రజలు 56% జనాభా గల బీసీల కోసం ఒక్కసారి కూడా రాజ్యాంగాన్ని సవరించలేకపోవడం దుర్మార్గం. ఇన్నాళ్లు బీసీలను నిర్లక్ష్యం చేశారు. అన్యాయం చేస్తున్నారన్న బీసీలు అనేక పోరాటాలు చేసి బీసీలను 42 శాతం సాధిస్తే కోర్టులలో కేసులు వేసి ఆపవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం దర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అఖిలపక్షాల తరపున బీసీ సంఘాల ప్రజాసంఘాల తరపున ప్రధానమంత్ర నరేంద్ర మోడీ ని కలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.. ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేసి, బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదేదో షెడ్యూల్ చేర్చాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో నీలా వెంకటేష్ పగిల్ల సతీష్, అనంతయ్య, రాందేవ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపుపై సంబరాలు



ఓదెల.నవంబర్ 15(ఆకాంక్ష) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఓదెల మండలం హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు అమ్ముల బిక్షపతి, గాజుల శివశంకర్, కాసారపు శ్రీనివాస్, అసరి ఎర్రయ్య, మకోటి రాజయ్య, అమ్ముల మల్లయ్య, మకోటి రాములు,అసరి కొమురయ్య, గుండేటి సాయిలు, బండి ఐలయ్య, గంట కొమురయ్య, పాలితం పోశమల్లు, గంట లక్సమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త కార్యాలయం ప్రారంభం




గోదావరిఖని. నవంబర్ 15(ఆకాంక్ష) : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తికి జీవిత బీమా అనివార్యమైందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ అన్నారు. శనివారం ఎన్టీపీసీ ప్రాంతంలో ఆయన చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డిజిఎం సతీష్ మాట్లాడుతూ, "జీవిత బీమా గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించడం మా ప్రధాన బాధ్యత. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 81 బ్రాంచీలను స్థాపించాం. భవిష్యత్తు ఎప్పుడూ అనిశ్చితమే. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని ఈ కాలంలో కుటుంబాల భద్రత కోసం జీవిత బీమా తప్పనిసరి" అని చెప్పారు.అలాగే ప్రతీ ఉద్యోగి తమ విధిగా పాలసీలు చేయించుకోవడం మాత్రమే కాకుండా, ప్రజల్లో బీమా అవసరాన్ని వివరించి వారికి సరైన పాలసీలను అందించాలని ఉద్యోగులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం వెంకటరాజం, బి.ఎం. మల్లెత్తుల శ్రీనివాస్, డివో సాగర్ రావు, ఎస్.ఓ గుజ్జుల రాజిరెడ్డి, జబ్బర్ ఖాన్, మల్లికార్జున్, ఎగ్జిక్యూటివ్స్ సాగర్, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని. నవంబర్ 15(ఆకాంక్ష) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సాయం అందిస్తూ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరొకసారి మానవత్వాన్ని చాటుకున్నారు.శనివారం సాయంత్రం కాటారం సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద బైక్‌ను ఓ టిప్పర్ ఢీకొనగా, బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్రగాయాలు జరిగాయి. ఘటన సమయంలో మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని తన కాన్వాయ్‌ను వెంటనే ఆపారు.గాయపడిన వ్యక్తిని స్వయంగా పరామర్శించి మనోధైర్యం చెప్పిన మంత్రి, వెంటనే ఆస్పత్రికి తరలించాలని అధికారులను ఆదేశించారు. బాధితునికి అత్యుత్తమ వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి చొరవతో బాధితుడికి తక్షణ చికిత్స లభించగా, ఈ మానవీయ నిర్ణయాన్ని స్థానికులు ప్రశంసించారు.

# గంజాయి అక్రమ రవాణాపై గోదావరిఖని 1 టౌన్ పోలీసులు భారీ దాడి

## - ఆరుగురు అరెస్ట్




గోదావరిఖని క్రైం. నవంబర్ 15(ఆకాంక్ష) : గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఆరుగురు వ్యక్తులను పట్టుకొని మొత్తం 1 కిలో 400 గ్రాముల గంజాయి, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 1టౌన్ పరిధిలో డ్రగ్స్ ముఠా క్రమంగా చురుగ్గా మారుతున్నట్టు వచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు అప్రమత్తమై దాడి నిర్వహించారు. శనివారం ఉదయం కాకతీయ నగర్‌లోని వాటర్ ట్యాంక్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న చిక్కుడు రాహుల్‌ను ఎస్ఐ రమేష్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 900 గ్రాముల డ్రై గంజాయి లభించడంతో వెంటనే విచారణ జరిపిన పోలీసులు అతనితో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తుల వివరాలు తెలుసుకున్నారు. రాహుల్ ఇచ్చిన సమాచారంపై వెంటనే దాడులు జరిపిన పోలీసులు మిగతా నిందితులైన కొప్పుల సాయి ధనుష్, చిలుక వినీత్, మంచి కట్ల అక్షయ్, మాటూరి సాత్విక్, భూఖ్య రాజేష్‌ల వద్ద నుండి మరిన్ని 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో రాహుల్ బల్లార్షా%-%మహారాష్ట్ర ప్రాంతం నుండి పలుమార్లు గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా గంజాయి తెచ్చుకుని గోదావరిఖని పరిసర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్టు పోలీసులకు తెలిపాడు. కూలి పనుల్లో వచ్చిన డబ్బులు సరిపోక ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ వ్యాపారంలోకి అడుగు పెట్టినట్లు రాహుల్ ఒప్పుకున్నాడు. ఇదే సమయంలో పరిచయం అయిన మరో ఐదుగురు వ్యక్తులు కూడా గంజాయి అలవాటుతో పాటు రాహుల్‌తో కలిసి చిన్న ప్యాకెట్లుగా చేస్తూ ఎక్కువ లాభాలు పొందేందుకు గంజాయిని అమ్మడం ప్రారంభించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులంతా ఒకే గుంపుగా ఏర్పడి బల్లార్షా నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకొచ్చి గోదావరిఖని ప్రాంతంలో సులభంగా లభ్యమయ్యే యువతను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అక్రమ డ్రగ్ వ్యాపారాన్ని చక్కగా వ్యవస్థీకృతంగా కొనసాగిస్తున్న ఈ ముఠాను చిన్న పన్నాగాలతో పట్టుకోవడానికి ప్రయత్నించినట్లు పోలీసులు వివరించారు. ఈ ఆపరేషన్‌ను చాకచక్యంగా విజయవంతం చేసిన ఎస్ఐ రమేష్‌తో పాటు క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్ సదానందం, కానిస్టేబుల్స్ ప్రకాష్, రమేష్ మధుకర్, మధుసూదన్‌లను గోదావరిఖని సీఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ అభినందించారు. అరెస్టు చేసిన ఆరుగురు నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు ప్రకటించారు. గోదావరిఖని శివారు ప్రాంతాల్లో ఇటువంటి డ్రగ్ ముఠాలు చురుగ్గా మారుతున్నాయని, యువతను దారి తప్పించే ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు తనిఖీలు మరింత బలపరుస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# పలు నూతన రైళ్ల కోసం వినతి

## - నార్త్ తెలంగాణ రైల్వే ఫోరం ప్రధాన కార్యదర్శి కలవేని శ్రీనివాస్

ఓదెల, నవంబర్ 15(ఆకాంక్ష) :నార్త్ తెలంగాణ ప్రజల రైలు ప్రయాణ సౌకర్యాల విస్తరణ కోసం పలు కొత్త రైళ్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ నార్త్ తెలంగాణ రైల్వే ఫోరం ప్రతినిధులు ఓదెల రైల్వే నిలయంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఫోరం ప్రధాన కార్యదర్శి కలవేని శ్రీనివాస్ నేతృత్వంలో డీజీఎం ఉదయ్‌నాథ్‌తో పాటు రైల్వే విభాగంలోని ఇతర అధికారులను కలుసుకుని ప్రజల డిమాండ్లను వివరించారు. వినతిపత్రంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా ఈ ప్రతిపాదనలు చేశారు. 17035/36 రైలును చర్లపల్లి వరకు పొడిగించాలని 12761/62 తిరుపతి%-%కరీంనగర్ రైలును నిజామాబాద్ వరకు విస్తరించాలని కోరారు. అదేవిధంగా పెద్దపల్లి మీదుగా కోల్‌కత్తా, గౌహతి రైళ్లు నడపాలని, ఆదిలాబాద్ నుండి తిరుపతి వరకు మంచిర్యాల్ పెద్దపల్లి మార్గం ద్వారా కొత్త రైలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్థానిక ప్రజల తరతరాల డిమాండ్‌గా ఉన్న 12771/72 సికింద్రాబాద్%-%రాయపూర్ రైలును ఓదెల స్టేషన్‌లో నిలిపే విషయాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరినట్లు శ్రీనివాస్ తెలిపారు. రైల్వే అధికారులు వినతిపత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించినట్లు ఫోరం వెల్లడించింది.

# కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో అంబరానంటిన బాలల దినోత్సవ వేడుకలు

## - 20 వసంతాల ఉత్సవాల ఏర్పాట్లు అద్భుతం

## - కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు








జనగామ జిల్లా /పాలకుర్తి, నవంబర్ 15 (ఆకాంక్ష న్యూస్): బాలల దినోత్సవం అని గుర్తుకు రాగానే పిల్లలు చెప్పలేని ఆనందంతో కేరింతలు వేస్తూ ఉల్లాసంగా గడుపుతారు. నవంబర్ 14 బాల దినోత్సవం రోజున జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ పాఠశాల 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు అద్భుతంగా నిర్వహించారు . విశాలవంతమైన క్రీడా మైదానంలో కార్యక్రమానికి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అద్భుతమైన ఏర్పాట్లతో కార్యక్రమమును నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిదూలుగా వచ్చినటువంటి వారిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి ఆహ్వానించారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఆటలతో పాటలతో, సాంస్కృతిక నృత్యాలతో కార్యక్రమము విచ్చేసిన అతిథులు మెచ్చుకునేలా తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థినీ విద్యార్థుల కేరింతలతో ఉర్రూతలూగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిషప్ డాక్టర్ ఉడుములబాల నూతనంగా నిర్మించిన భవనమును ప్రారంభించి పాఠశాల అత్యున్నత స్థాయికి చేరాలని ప్రార్థించారు. వారు మాట్లాడుతూ ఈనాటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులు అని పేర్కొన్నారు. పాఠశాల దశలోనే పిల్లలు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమములో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణతో కూడినటువంటి చదువు మనకు జ్ఞానాన్ని నేర్పుతుందని తెలిపారు. కార్మెల్ కాన్వెంట్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ లిజబెత్ గారిని, ఉపాధ్యాయు ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వారికి తోడ్పడాలని ఈ సందర్భంగా వారు సందేశమిచ్చారు. ప్రిన్సిపాల్ లీజబెత్ మాట్లాడుతూ వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సయ్య , ఏ ఈ రణధీర్,ఉపాధ్యాయులు పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాగారం శివారులో కానిస్టేబుల్‌ను ఢీకొట్టి పారిపోయిన కారు






సూర్యాపేట. నవంబర్ 15(ఆకాంక్ష) : సూర్యాపేట జిల్లా, నాగారం శివారులో విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్‌ను ఢీకొట్టి పరారైన కారు ఘటన స్థానికంగా సంచలనం రేపింది. శనివారం సాయంత్రం నాగారం ప్రాంతంలో ట్రాఫిక్, వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు రూటీన్ డ్యూటీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. తనిఖీ పాయింట్ వద్ద విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కమలాకర్‌కు ఒక కారు అత్యంత వేగంగా దూసుకొచ్చి ఢీకొట్టి అక్కడి నుంచి వేగంగా పరారైంది. ఈ ప్రమాదంలో కమలాకర్ రెండు కాళ్లు తీవ్రంగా విరిగిపోవడంతో సహచర పోలీసులు వెంటనే అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రారంభ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అతన్ని జిల్లా ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. పోలీసులు వెంటనే కారు కోసం గాలింపు ప్రారంభించారు. ఘటన స్థలంలోని సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించి, వాహనం నంబర్‌ను గుర్తించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను త్వరలోనే పట్టుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు. ఈ సంఘటనతో నాగారం పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై ఇలాంటి దాడులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్రంలో బీసీ రాజకీయాలకు మలుపు

## - బీసీ రిజర్వేషన్లను పెంచకుండా అన్యాయం చేసినందుకే బీజేపీకి డిపాజిట్ గల్లంతు




హన్మకొండ,నవంబర్ 15(ఆకాంక్ష న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇది బీసీల గెలుపుగా తాము భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. నవీన్ యాదవ్ గెలవడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ ప్రభంజనం ప్రారంభమైందని, నవీన్ యాదవ్ గెలుపు బీసీల రాజకీయాలకు మలుపు అని ఆయన అన్నారు. గతంలో బీసీలకు బీఫామ్ లు ఇస్తే ఓడిపోతారని, అగ్రకులాలకు టికెట్లు ఇస్తే గెలుస్తారని, ప్రతి ఎన్నికలలో గెలుపు గుర్రాలు అగ్రకులాలే అంటూ అన్ని రాజకీయ పార్టీలు పోటీపడి వారికి టికెట్లు ఇచ్చేవారని, ఇక నుండి గెలుపు గుర్రాలు బీసీలేనని, నవీన్ యాదవ్ గెలుపు ద్వారా రుజువైందన్నారు. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల నుండి పోటీ జరిగితే ఇద్దరు అగ్రకులాలతో పోరాడి ఒక బీసీ బిడ్డ విజయం సాధించడం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజకీయ చైతన్యానికి నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఆమోదించాలని బీసీలు మొరపెట్టుకున్న బీసీల ఆకాంక్షలను గౌరవించని బీజేపీకి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా గల్లంతయ్యాయని, అలాగే బీసీకి టికెట్ కూడా ఇవ్వకుండా బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారానే బీజేపీకి బీసీలు, జూబ్లీహిల్స్ ఎన్నికను వేదికగా చేసుకుని బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఇక బీఆర్ఎస్ కూడా వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేస్తూ..బీసీలకు టికెట్ ఇవ్వకుండా మరో కసారి అగ్ర కులాలకు టికెట్ ఇవ్వడం వలన గెలవాల్సిన సిట్టింగ్ సీటు ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థికి ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం వల్లనే గెలిచిందని, గత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇవ్వకుండా అగ్రకులానికి చెందిన నరేందర్ రెడ్డికి ఇవ్వడం మూలంగా ఓడిపోయిందని ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికి జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకుని ఇకనైనా మెజార్టీ ప్రజలైన బీసీలకు, ఇక నుండి జరిగే ఏ ఎన్నికైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే టికెట్లు ఇవ్వాలని, లేకుంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పట్టిన గతే బీసీ వ్యతిరేక పార్టీలకు పడుతుందని ఆయన హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన నవీన్ యాదవ్ కు, బీసీ బిడ్డకు అండగా నిలిచిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు వేముల మహేందర్ గౌడ్ అభినందనలు తెలిపారు.

# 15 తేదీ నవంబర్ నూతన గ్రామ పంచాయతీకి భూమి పూజ కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా/మహేశ్వరం,నవంబర్ 15(ఆకాంక్ష న్యూస్): మహేశ్వరం మండలం ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేయడానికి కిచెన్ గారి లక్ష్మారెడ్డి పూజా కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మండలమాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయక్ గారి అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం జరిగింది ఇందులో పాల్గొన్న వారు, ఏనుగు జంగారెడ్డిగ్రామ శాఖ అధ్యక్షుడు దస్రు నాయక్, గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్ భూత్ అధ్యక్షుడు హరి సింగ్, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ నాగేందర్, రవి, వత్తుల రఘుపతి మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారుగళ్ల లాజర్ శివగంగ చైర్మన్ అల్లే కుమార మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసీ డైరెక్టర్ అల్లే బిక్షపతి మండల యూత్ అధ్యక్షుడు రాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఆంగోత్ గోవింద్ నాయక్ నేనావత్ గోవింద్ నాయక్ సురేందర్, హనుమంతు ప్రభు రామావత్ మోహన్, రామవత్ గోపాల్ బద్య, చెన్య యాదు, దేవేందర్ జగన్ ,రామావత్ రవి ,ఆంగోత్ హరి సింగ్, ఆంగోత్ గోపాల్, మెగావత్ హరి ,గణేష్ తేజ అంజి ,గోపి ,శీను ,బస్సీ , భాస్కర్ ,రమేష్ ,రామ్లు శివ , ఆర్ శ్రీను ,కె .రాములు , కె . మైసయ్య, పి చందు, ఏ రాకేష్ ,జి రాకేష్ ,ఏ అరుణ్ మొదలగున వారు పాల్గొన్నారు.





# పాలకుర్తి సోమేశ్వరునికే శఠగోపం... !

### - కోట్ల రూపాయల మొండి బకాయిలు ఎగ్గొట్టే ప్రయత్నాలు..
### - సంవత్సరాలు గడుస్తున్నా చర్యలు తీసుకుని వైనం ..
### - ప్రశ్నించినప్పుడల్లా నోటీసులతో సరి...
### - అధికారుల అండ దండ తోటే జరుగుతుందని వినికిడి..?

జనగామ జిల్లా/పాలకుర్తి,నవంబర్15(ఆకాంక్ష న్యూస్): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రముఖ శైవ క్షేత్రం అయినటువంటి శ్రీ చండిక సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం చాలా ప్రాముఖ్యతతో నెలకొన్నది. నిరంతరం భక్తుల రాకతో దేవాలయం శోభాయమాయంగా విరాజిల్లుతుంది. ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ వారు ప్రతి సంవత్సరం పూజా సామాగ్రి ,అభిషేకం సామాగ్రి ,కొబ్బరికాయలు , వాహన పూజ సామాగ్రి టెండర్ల ద్వారా ఆదాయం సమకూరుస్తారు.. వేలంపాట ద్వారా టెండర్ వచ్చిన వారు ఒక సంవత్సరం కాలపరిమితితో టెండర్ కొనసాగిస్తారు. సంవత్సర కాలంలో పూర్తిగా బకాయి చెల్లించవలసి ఉంటుంది. ఆలయ ప్రాంగణంలో సామాగ్రిని అమ్ముకుని సొమ్ము చేసుకుని దేవాలయంకు చెల్లించవలసినటువంటి బకాయిని చెల్లించడం లేదు. ఈతంతు ప్రతి సంవత్సరం ఇలానే జరుగుతూనే ఉంది. మళ్లీ అదే వ్యక్తి బినామీల ద్వారా టెండర్ దక్కించుకొని బకాయలు ఎగ్గొడుతున్నారు. ఈ విషయం అక్కడ అధికారులకు కూడా తెలుసు..!? ఇలా కొన్ని సంవత్సరాలుగా కోట్ల రూపాయలలో మొండి బకాయిలు పేరుకుపోయాయి. సంవత్సరాలు గడుస్తున్నా బకాయిలను వసూలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారనే వాస్తవం కనులకు కట్టినట్టుగా కనబడుతుంది. అధికారులను ప్రశ్నించినప్పుడల్లా బకాయిదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప బకాయిలు మాత్రం వసూలు చేయడం లేదు.గతంలో కలెక్టర్ కూడా ఆలయ అధికారులను హెచ్చరించి బకాయిలు వసూలు చేయమని చెప్పినా కూడా ఎటువంటి మార్పు లేదు. అధికారుల అండదండలతోనే జరుగుతుందని వాదన లేకపోలేదు. వందలు ,వేలు కాదు లక్షలు కోట్లల్లోనే బకాయిలు ఉన్నాయంటే పాలకుర్తి దేవాదాయ అధికారుల నిర్లక్ష్య ధోరణి కనబడుతుంది. ఉద్యోగులు సంవత్సరాల తరబడి ఒకే ప్రాంతంలో ఉద్యోగం చేయడం వలన పాతుకుపోయి అవినీతికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా దేవాలయ శాఖ వారు మేల్కొని బకాయిలను వసూలు చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడి, నిర్లక్ష్యం వహించిన అవినీతికి పాల్పడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా భక్తులు కోరుతున్నారు. బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. దేవస్థానం ఈవో భాగం లక్ష్మి ప్రసన్న. గౌరవ జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ... పాలకుర్తి సోమేశ్వరాలయంలో కాంట్రాక్టర్లు బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇచ్చి, వారినుండి పూర్తి బకాయిలు వసూలు చేస్తామని దేవస్థానం ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాలయంలో అన్ని నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు మరొక్కసారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామన్నారు. కేసు నమోదు అయ్యాక కోర్టు ద్వారానైనా బకాయిలు వసూలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని చెప్పారు.

# స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా

### - ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో

ములుగు జిల్లా/వాజేడు వెంకటాపురం ,నవంబర్15(ఆకాంక్ష న్యూస్): ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం నాయకులు పూనెం సాయి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ నాడు బ్రిటిషర్లు అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధులు బీర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్ష ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన ,పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు.ఆనాటి బ్రిటిష్ దాష్టికాల్ని ఎండగట్టి ఆదివాసులను సమీకరించి,వారిని చైతన్యవంతులను చేశాడని అన్నారు.ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి, అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా బిర్సా ముండా పేరొందాడని కొనియాడారు.ఆదివాసీ ప్రతిఘటన ప్రమాదాన్ని




గుర్తించిన బ్రిటీషు పాలకులు ఆయన్ను అరెస్టు అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమర్చారని తెలిపారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు,పర్శిక వెూహనరావు కార్యకర్తలు పర్శిక బాబురావు,వెంకటేష్,దిలీప్, రాజేష్, పార్థ,జస్వంత్, సబక సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 15 : జిల్లాలోని రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యాసంగి 2025 - 26 సీజన్ సిద్ధత, వ్యవసాయ కార్యకలాపాలు, పంట సాగు, కొనుగోలు వ్యవస్థలపై ప్రాథమిక చర్యలు, మార్గదర్శకాలుఅంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే యాసంగి కాలంలో లబ్ధి పొందే విధంగా రైతులు పంట సాగు చేయాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవసరమైన మెలకువలు, సలహాలు అందించాలని తెలిపారు. జిల్లాలో వచ్చే యాసంగి సీజన్‌లో సుమారు 1 లక్ష 43 వేల ఎకరాలలో పంటలు సాగు జరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అధికారులు తమ పరిధిలో అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎరువులు, యూరియా నిల్వలను సమీక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా వుండేలా చర్యలు తీసుకోవాలని, పంట ఉత్పత్తి విధానాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సేవల గురించి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2%-%5 ఎకరాల పంట సాగు చేసే రైతులకు టిఆర్ లను మండల వ్యవసాయ అధికారులు సకాలంలో జారీ చేయాలని, 5 ఎకరాలకు పైబడిన రైతుల విషయమై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ధృవీకరించిన నివేదికలను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి అందించాలని తెలిపారు. ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న సహజ కారణాల వల్ల నష్టపోయిన పంటలపై వ్యవసాయ విస్తరణ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పంట నష్టం నివేదికలను స్పష్టంగా రూపొందించి సమర్పించాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, వరి ధాన్యం ధ్రువీకరణ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే జరిగేలా చూడాలని తెలిపారు.పత్తి సగటుకొనుగోలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేసి రోజువారీగా సమర్పించాలని తెలిపారు.

# బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు సంబంధించిన హక్కులకు చట్టబద్ధత కల్పించడం




వరంగల్,నవంబర్ 15 (ఆకాంక్ష న్యూస్): బాలల హక్కుల వారోత్సవాలు 2025 సందర్భంగా వరంగల్ జిల్లా పరిధిలోని పలు బాల హక్కుల కోసం పనిచేసే ఎన్జిఓ సంస్థలు 15/11/2025న డాన్ బోస్కో నవజీవన్, వరంగల్ లో సమావేశమయ్యాయి. ఈ సమావేశం ద్వారా సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, మంచి ఆచరణలను పంచుకోవడం, పిల్లల రక్షణ కోసం సంయుక్త కార్యాచరణను రూపొందించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయం డిస్ట్రిక్ట్ కలెక్టర్, పోలీస్ కమిషనరేట్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి, పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఒక చట్టబద్ధ, అధికారిక కమిటీ/బాడీ ఏర్పాటు చేయడం. ఇందులో చైల్డ్ ఫ్రెండ్లీ వరంగల్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమానికి ఫా. థామస్ కోషి అధ్యక్షత వహించగా, శ్యాంసుందర్ ఇన్స్పెక్టర్, ఏఎచ్ టియు / ఎస్జేపియు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరసురాములు - మాజీ ఛైర్మన్, సిడబ్లుసి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అలాగే సిడబ్లుసి వరంగల్ సభ్యులు డాక్టర్ ఆకుల మధు, షహీదా బేగం, డిసిపిఓ సౌరం ప్రవీణ్ కుమార్ హనుమకొండ జిల్లా, ఉమ జిల్లా బాలల సంక్షేమ అధికారి వరంగల్ కార్యక్రమములో పాల్గొని తగిన సూచనలు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు చైల్డ్‌లైన్ కల్పన, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ నుంచి శ్రీకాంత్, కరుణ, సేవ వెల్ఫేర్ సొసైటీ భాస్కర్, షేర్ ఎన్జీవో జుమానా, ఐడిఎం సంస్థ నుండి స్వామి దాస్ అలాగే డిబిఎన్జి సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో క్రింది అంశాలపై చర్చ జరిగింది: అవగాహన కార్యక్రమాలు, రక్షణ చర్యలు, ఫాలోఅప్, పునరావాసం కోసం సంయుక్త కార్యాచరణ ప్రణాళిక.సంస్థల మధ్య సర్వీసుల మ్యాపింగ్ %డ% రిఫరల్ లింకేజ్స్ ద్వారా త్వరిత స్పందన. కెపాసిటీ బిల్డింగ్ మరియు ప్రభుత్వ పథకాలతో కన్వర్జెన్స్ అవకాశాలు. చైల్డ్ రైట్స్ ఫోరమ్ లో అధికారుల భాగస్వామ్యం ద్వారా ఫోరమ్‌ను మరింత బలోపేతం చేయడం. ఈ సిఆర్సి వీక్ సమావేశం ద్వారా వరంగల్‌ను పిల్లల రక్షణలో ముందంజలో ఉంచేందుకు అన్ని స్వచ్ఛంద సంస్థలు కలసి పనిచేయాలనే సంకల్పం వ్యక్తమైంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనరేట్ మరియు మున్సిపల్ కార్పొరేషన్‌తో ఏర్పడబోయే అధికారిక వ్యవస్థ ద్వారా పిల్లల రక్షణ చర్యలు మరింత బలపడతాయనే నమ్మకాన్ని పాల్గొన్న సభ్యులు వ్యక్తం చేశారు.

# చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి, పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి



(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, నవంబర్ 15 : భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపకర్త చంద్ర పుల్లారెడ్డి (సిపి రెడ్డి) 41 వర్ధంతిని, అదేవిధంగా ఆయన రచించిన రచనలతో ముద్రించిన పుస్తక ఆవిష్కరణ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సిపి రెడ్డి రాసిన కొన్ని ముఖ్యమైన రచనలను పుస్తక రూపకంగా ముద్రించి, నవంబర్ 19న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపి రెడ్డి వర్ధంతి, పుస్తక సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చంద్ర పుల్లారెడ్డి భారత స్వాతంత్రోద్యమ కాలంలో వలస రాజ్యాపాలనకు వ్యతిరేకంగా విద్యార్థులను పోరాటల వైపు కదిలించాలని గుర్తు చేశారు. దేశం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలంటే స్వాతంత్రోద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నేతలు నేతృత్వం వహించాలని భావించి, ఉన్నత చదువులు వదులుకొని, ఉద్యమంలో ఆయన క్రియశీలకంగా పాల్గొన్నారన్నారు. 1952 లో నందికొట్కూరు శాసనసభ్యులుగా ఎన్నికై, అనేక పోరాటాలు నిర్మించారని, పార్టీ పిలుపుమేరకు పదవికి రాజీనామా చేసి, భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. సిపిఐ, సిపిఎం పార్టీలు అనుసరించిన మితవాద రివిజనిస్ట్ సిద్ధాంతాన్ని ఎండగట్టి, విప్లవకారులు భారత విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ఉద్యమాలకు నాయకత్వం వహించి, ప్రతిఘటన పోరాటాలు నిర్మించారని వివరించారు. దేశంలో నూతన ప్రజాస్వామిక విజయవంతం చేయడానికి, పురోగమింప చేయడానికి తన జీవిత కాలమంతా కృషి చేశాడని కొనియాడారు. సిపి రెడ్డి విప్లవ సైద్ధాంతిక అవగాహనను, అయన సాహసోతమైన ఆచరణను మనం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సిపి రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన రచించిన ముఖ్యమైన రచనలను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ తెలుగు, ఇంగ్లీష్ అనువాదాలతో పుస్తకాలను తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బ్రహ్మానందం, అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్లన్న, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొంద ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, శంకర్, సత్యం, సురేందర్, చంద్రమౌళి, ఏఐకేఎంఎస్ నాయకులు లక్ష్మణ్, సారన్న, రాజన్న లు పాల్గొన్నారు.

# వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కు పంపిణీ

(ఆకాంక్ష న్యూస్)

మేడ్చల్ మల్కాజిగిరి, నవంబర్ 15 : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్‌కు చెందిన బొడ్డల మను, బేబీ వరుణ్‌కు 50 వేల రూపాయల చెక్కు మంజూరు కాగా, కూకట్‌పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగా 50,000 రూపాయలు మంజూరైంది.శనివారం రోజున కూకట్‌పల్లి నియోజక వర్గంలోని హేమ దుర్గ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.

# ఆరోగ్యం

## బాబా రామ్‌దేవ్ చెప్పినట్లు చేస్తే..నెలలోనే కుండలాంటి పొట్ట కూడా కరిగి..నడుము నాజూగ్గా!



ఈ రోజుల్లో మనదేశంలో సగానికి పైగా ప్రజలను వేధిస్తున్న సమస్య ఊబకాయం. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వు, ఒక పెద్ద సవాలుగా మారుతుంది. పొట్ట కొవ్వు కరిగించడం ఒక పెద్ద ప్రహసనంగా మారుతుంది. అయితే ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ ఈ సమస్యకు అద్భుతమైన, సహజసిద్ధమైన పరిష్కారాలను తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా సూచించారు. ఆయన సూచించిన పద్ధతులు ఆచరిస్తే,కుండలాంటి పొట్టను కరిగించి, నాజూకైన నడుమును సొంతం చేసుకోవడం ఖాయం.

ప్రాణాయామంతో కొవ్వుకు చెక్

బాబా రామ్‌దేవ్ చెప్పేదాని ప్రకారం పొట్ట కొవ్వును తరిమికొట్టడంలో ప్రాణాయామం ఒక శక్తివంతమైన ఆయుధం. ముఖ్యంగా కపాల్ భాతి ప్రాణాయామం దీనికి అమోఘంగా పనిచేస్తుంది. ఈ ఆసనాన్ని ఎలా వేయాలంటే..సుఖాసనంలో లేదా పద్మాసనంలో కూర్చుని కళ్ళు మూసుకుని, నెమ్మదిగా శ్వాస పీల్చుకుని, వేగంగా, శక్తివంతంగా శ్వాసను బయటకు వదలాలి. శ్వాసను బయటకు వదిలినప్పుడు, పొట్ట లోపలికి వెళ్ళాలి. ఇది ఒక లయబద్ధమైన ప్రక్రియ. ప్రతిరోజూ కనీసం 15 నుండి 30 నిమిషాల పాటు కపాల్‌భాతి సాధన చేయాలి. ఈ ప్రక్రియలో పొట్ట కండరాలు చురుకుగా కదలడం వల్ల అక్కడ పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరగడం మొదలవుతుంది. అంతర్గత అవయవాలకు చక్కటి మసాజ్ అంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీవక్రియ రేటు పెరిగి, శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది. ముఖంలో తేజస్సు కూడా పెరుగుతుంది.

అగ్నిసార్ క్రియ

పొట్ట తగ్గించడంలో బాబా రామ్‌దేవ్ సూచించిన మరో అద్భుతమైన యోగ క్రియ అగ్నిసార్ క్రియ. దీనిని ఎలా చేయాలంటే వజ్రాసనంలో లేదా నిలబడి కొద్దిగా ముందుకు వంగి, చేతులను మోకాళ్లపై ఉంచి, పూర్తిగా శ్వాసను బయటకు వదిలేయాలి. ఇప్పుడు,పొట్టను వేగంగా లోపలికి, బయటకు కదిలించాలి. శ్వాస తీసుకోకుండా వీలైనన్ని సార్లు ఈ కదలికను చేయాలి. ఆ తర్వాత నెమ్మదిగా శ్వాస తీసుకోవాలి. దీనిని ఉదయం ఖాళీ కడుపుతో చేయడం వల్ల ఉత్తమ ఫలితాలుంటాయి. ఇది శరీరంలో జీర్ణశక్తి అనే అగ్నిని ప్రజ్వరిల్లజేస్తుంది. ఉదర కండరాలు ఉత్తేజితమై, కొవ్వు కణాలు విచ్ఛిన్నమవుతాయి. శరీరం నుండి విషపదార్థాలు బయటకు పంపబడతాయి. మలబద్ధకం వంటి సమస్యలు కూడా దూరమవుతాయి.ఆసనాలతో ఆకర్షణీయమైన శరీరాకృతి

ప్రాణాయామంతో పాటు కొన్ని యోగాసనాలు కూడా పొట్టను తగ్గించి, శరీరాన్ని తీర్చిదిద్దడంలో సహాయపడతాయని బాబా రాందేవ్ సూచించారు.

త్రికోణాసనం..నడుము భాగంలోని కొవ్వును, ప్రక్కల పేరుకుపోయిన కొవ్వును తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది. వెన్నెముకకు కూడా మేలు చేస్తుంది. నౌకాసనం..పడవ ఆకారంలో శరీరాన్ని ఉంచే ఈ ఆసనం, పొత్తికడుపు కండరాలను బలోపేతం చేస్తుంది. క్రమం తప్పకుండా చేస్తే,పొట్ట చదునుగా మారుతుంది.

ఆహార నియమాలు బాబా రామ్‌దేవ్ యోగా ఎంత ముఖ్యమో, ఆహార నియంత్రణ కూడా అంతే కీలకమని తెలిపారు. వేపుళ్లు, నూనె పదార్థాలు, స్వీట్లు, చక్కెర అధికంగా ఉండే పానీయాలు, మైదాతో చేసినవి, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలి. ఇవి కేవలం రుచిని మాత్రమే అందించి, శరీరానికి హానికరమైన కొవ్వులను, అనవసరమైన కేలరీలను అందిస్తాయి. వీటిని తినండి మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు, పీచుపదార్థం ఎక్కువగా ఉండే కూరగాయలు బీన్స్, క్యారెట్, క్యాబేజీ వంటివి, జామ, బొప్పాయి, ఆపిల్ పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి జీర్ణక్రియను సులభతరం చేసి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న అనుభూతినిస్తాయి. యోగా, ఆహారంతో పాటు కొన్ని ఆయుర్వేద పదార్థాలు కూడా బరువు తగ్గడంలో సహకరిస్తాయని బాబా రామ్‌దేవ్ సూచిస్తారు. త్రిఫల చూర్ణం,తిప్పతీగ రసం,కలబంద రసం,ఉసిరి రసం,నిమ్మరసం-తేనె తీసుకోవడం మేలు చేస్తుందని తెలిపారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి శరీర హార్మోన్లను అదుపులో ఉంచడానికి సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం చాలా ముఖ్యం. ఒత్తిడి లేని జీవితం గడపడం వల్ల కూడా హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. యోగా, నిద్ర, మరియు ధ్యానం మానసిక ప్రశాంతతను అందిస్తాయి, ఇది బరువు తగ్గడానికి పరోక్షంగా సహాయపడుతుందని బాబా రాందేవ్ తెలిపారు. మీరు గనుక మీ కుండ బొద్దును వదిలించుకోవాలనుకుంటే, కనీసం ఒక నెల పాటు ఈ పద్ధతులను నిరంతరం పాటించాలి.

## బలం, ఆరోగ్యం, రుచి.. ఒకే సున్నుండలో..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి



తెలుగు వంటలు

సున్నుండలు పేరు వింటేనే కొందరికి నోట్లో నీళ్లూరుతుంటాయి. తెలుగువారి సాంప్రదాయ పిండి వంటలలో సున్నుండలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా మినప సున్నుండలు కేవలం రుచికరమైనవే కాకుండా, ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఎన్నో ఏళ్లుగా మన పెద్దలు వీటిని పౌష్టికాహారంగా భావించి, పిల్లల ఎదుగుదలకు, బాలింతలకు, బలహీనంగా ఉన్నవారికి ఇచ్చేవారు. సున్నుండలను తయారుచేసుకోవడం చాలా ఈజీ. మీ ఇంట్లోనే సులభంగా మినప సున్నుండలు తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి. కావలసిన పదార్థాలు -పొట్టు లేని మినపప్పు- 2 కప్పులు సుమారు 500 గ్రాములు -బెల్లం లేదా చక్కెర- 1.5 కప్పు -నెయ్యి - 1 కప్పు -యాలకుల పొడి - 1 టీస్పూన్ - జీడిపప్పు, బాదం పప్పు-2 టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం -ముందుగా మినపప్పును ఒక మందపాటి గిన్నెలో లేదా కడాయిలో వేసి తక్కువ మంటపై బంగారు గోధుమ రంగులోకి మారే వరకు వేయించాలి. దీనికి సుమారు 10-15 నిమిషాలు పట్టవచ్చు. -వేయించిన మినపప్పును ఒక ప్లేట్‌లోకి తీసి పూర్తిగా చల్లారనివ్వాలి. -పూర్తిగా చల్లారిన మినపప్పును మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిలా చేసుకోవాలి. పిండి ఎంత మెత్తగా ఉంటే సున్నుండలు అంత రుచిగా ఉంటాయి. అవసరమైతే జల్లించుకోవచ్చు. -మిక్సీ పట్టిన మినపపిండిని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిలో బెల్లం పొడిని లేదా చక్కెరను కలపాలి. బెల్లం అయితే ముందే దాన్ని సన్నగా తురుముకోవాలి లేదా మిక్సీలో పొడి చేసుకోవాలి. ఇందులోనే యాలకుల పొడిని కూడా కలిపి అంతా బాగా కలిసేలా చేతితో కలపాలి.

తర్వాత కరిగించిన నెయ్యిని కొద్దికొద్దిగా పిండిలో పోస్తూ కలపాలి. ఒకేసారి మొత్తం నెయ్యి పోయకూడదు. -పిండిని సున్నుండలు కట్టడానికి వీలయ్యేలా నెయ్యి పోస్తూ కలపాలి. -జీడిపప్పు, బాదం పప్పు ముక్కలు వేయాలనుకుంటే వాటిని నెయ్యిలో కొద్దిగా వేయించి ఇప్పుడు పిండిలో కలుపుకోవచ్చు. -పిండి మిశ్రమం గోరువెచ్చగా ఉన్నప్పుడే సున్నుండలు చుట్టడం ప్రారంభించాలి. పూర్తిగా చల్లారిపోతే గట్టిపడి కట్టడం కష్టం అవుతుంది. -చిన్న చిన్న ఉండలుగా తీసుకుని గుండ్రంగా, గట్టిగా సున్నుండలు చుట్టాలి. మీకు నచ్చిన సైజులో చేసుకోవచ్చు. -తయారుచేసిన సున్నుండలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఇవి సుమారు 10-15 రోజుల వరకు ఫ్రెష్ గా ఉంటాయి.

## వందల ఏళ్ల నాటి చికెన్ రెసిపి..'దమ్ క ముర్గ్' ఒక్కసారి తింటే జన్మ ధన్యమే..ఎలా చేసుకోవాలంటే



భారతీయ వంటకాల గురించి మాట్లాడుకున్నప్పుడు ముఖ్యంగా మొఘలాయ్ వంటకాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు దమ్ ముర్గ్ పేరు వినిపించకుండా ఉండదు. ఈ వంటకం కేవలం ఒక ఆహార పదార్థం కాదు, అది చరిత్ర, సంస్కృతి, అద్భుతమైన రుచుల సమ్మేళనం."దమ్" అంటే పదానికి నెమ్మదిగా ఉడికించడం అని అర్థం, "ముర్గ్" అంటే 'కోడి'. పేరుకు తగ్గట్టే ఈ వంటకాన్ని చాలా తక్కువ మంటపై, గాలి చొరబడని పాత్రలో నెమ్మదిగా వండుతారు. ఈ పద్ధతి వల్ల కోడి మాంసం తన సహజ రసాలను నిలుపుకొని, సుగంధ ద్రవ్యాల రుచులను పూర్తిగా పీల్చుకుంటుంది. దీని ఫలితంగా కోడి మాంసం వెన్నలా మృదువుగా మారి ప్రతి ముక్కలోనూ సుగంధాల మత్తు నిండిపోతుంది.

దమ్ క ముర్గ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -కోడి మాంసం: 1 కిలో -ఉల్లిపాయలు: 3-4 పెద్దవి -పెరుగు: 1 కప్పు -అల్లం-వెల్లుల్లి పేస్ట్: 2 టేబుల్ స్పూన్లు -పచ్చిమిర్చి: 3-4 -టమోటాలు: 2 -కొత్తిమీర: గుప్పెడు -పుదీనా: గుప్పెడు -నెయ్యి: 4-5 టేబుల్ స్పూన్లు -పసుపు: 1 టీస్పూన్ -కారం: 1-2 టీస్పూన్లు -ధనియాల పొడి: 2 టీస్పూన్లు -జీలకర్ర పొడి: 1 టీస్పూన్ -గరం మసాలా: 1 టీస్పూన్ -బిర్యానీ ఆకు: 2 -దాల్చిన చెక్క: 1 అంగుళం ముక్క - లవంగాలు: 4-5 -యాలకులు: 3-4 -నల్ల మిరియాలు: 1 టీస్పూన్ -జాజికాయ పొడి: 1/4 టీస్పూన్ -కుంకుమపువ్వు: కొన్ని -ఉప్పు: రుచికి సరిపడా.

దమ్ క ముర్గ్ తయారీ విధానం -చిన్న ముక్కలుగా కట్ చేసిన కోడి మాంసాన్ని శుభ్రం చేసి పెద్ద గిన్నెలో తీసుకోండి. దీనికి పెరుగు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, సగం గరం మసాలా, సగం తరిగిన కొత్తిమీర, పుదీనా, ఉప్పు వేసి బాగా కలపండి. కనీసం 1-2 గంటలు లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచండి. -ఒక మందపాటి అడుగున్న పాత్రలో నూనె లేదా నెయ్యి వేడి చేయండి. బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు వేసి సువాసన వచ్చేవరకు వేయించండి. తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయలను వేసి, బంగారు రంగు వచ్చేవరకు బాగా వేయించండి. -వేగిన ఉల్లిపాయల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించండి. కావాలనుకుంటే టమోటా పేస్ట్ వేసి ఆయిల్ పైకి తేలే వరకు ఉడికించండి. ఇప్పుడు మిగిలిన కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి కలిపి 2-3 నిమిషాలు వేయించండి. -మారినేట్ చేసిన కోడి మాంసాన్ని ఈ మసాలాలో వేసి మీడియం మంటపై 5-7 నిమిషాలు వేయించండి. మాంసం రంగు మారే వరకు వేయించాలి. -పాత్ర అడుగున మాడకుండా, అవసరమైతే కొద్దిగా నీరు పోయండి. సాధారణంగా పెరుగులోని నీరు సరిపోతుంది. -పాత్రపై మూత పెట్టి దాని చుట్టూ పిండితో సీల్ చేయండి. దీనివల్ల ఆవిరి బయటకు పోకుండా లోపలే ఉంటుంది. -మంటను పూర్తిగా తగ్గించి 30-45 నిమిషాలు దమ్ చేయండి. చివర్లో మూతతీసి వేడి పాలలో నానబెట్టిన కుంకుమపువ్వు, జాజికాయ పొడి, మిగిలిన గరం మసాలా, కొత్తిమీర, పుదీనా వేసి కలపండి. అంతే దీనిని వేడి వేడి దమ్ ముర్గ్ రెడీ. రోటీలు, నాన్, పరాటా లేదా జీరా రైస్ తో కలిపి తింటే అదిరిపోతుంది.

## ఉదయాన్నే ఆరోగ్యంగా 'జొన్న ఇడ్లీ'...



జొన్న ఇడ్లీ తయారీకి కావల సిన పదార్థాలు జొన్నలు - 2 కప్పులు మినపప్పు-1 కప్పు అటు కులు (పల్చటివి) - 1/4 కప్పు (లేదా ఉడికించిన అన్నం - 1/4 కప్పు) మెంతులు - 1 టీస్పూన్ ఉప్పు - రుచికి సరిపడా నూనె - ఇడ్లీ ప్లేట్లకు అంటించడానికి జొన్న ఇడ్లీ తయారీ విధానం -జొన్న ఇడ్లీ తయారీ కోసం ముందుగా ఒక గిన్నెలో జొన్నలను శుభ్రంగా కడిగి, 4-6 గంటల పాటు లేదా రాత్రంతా నానబెట్టాలి. -మరో గిన్నెలో మినపప్పు, మెంతులను శుభ్రంగా కడిగి 4-6 గంటల పాటు లేదా రాత్రంతా నానబెట్టాలి. -అటుకులను విడిగా 15-20 నిమిషాలు నానబెట్టాలి. అటుకులకు బదులుగా ఉడికించిన అన్నం వాడుతున్నట్లయితే అన్నాన్ని నానబెట్టనవసరం లేదు. -నానబెట్టిన మినపప్పు, మెంతులను తగినంత నీటిని కలుపుతూ మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. పిండి మరీ గట్టిగా ఉండకూడదు, మరీ పల్చగా ఉండకూడదు. మధ్యస్థంగా ఉండాలి. రుబ్బిన పిండిని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోవాలి. -తర్వాత నానబెట్టిన జొన్నలను కొద్ది కొద్దిగా నీటిని కలుపుతూ రుబ్బాలి. జొన్న పిండి మినపప్పు పిండి అంత మెత్తగా రుబ్బనవసరం లేదు. కొద్దిగా రవ్వ రవ్వగా ఉన్నా పర్వాలేదు. -నానబెట్టిన అటుకులను లేదా ఉడికించిన అన్నాన్ని కూడా జొన్న పిండితో కలిపి రుబ్బవచ్చు లేదా విడిగా రుబ్బి కలుపుకోవచ్చు. -ఇప్పుడు రుబ్బిన జొన్న పిండి, మినపప్పు పిండి, అటుకుల పిండి (అన్నం పిండి) అన్నింటినీ ఒక పెద్ద గిన్నెలో వేసి బాగా కలపాలి. -కలిపిన పిండిని 8-12 గంటల పాటు లేదా రాత్రంతా వెచ్చని ప్రదేశంలో పులియబెట్టాలి. పిండి పులిసిన తర్వాత, అది కొద్దిగా ఉబ్బి, తేలికగా మారుతుంది. -పిండి పులిసిన తర్వాత రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఉప్పును ముందుగానే వేయకూడదు. ఎందుకంటే అది పిండి పులియడాన్ని అడ్డుకోవచ్చు. -తర్వాత ఇడ్లీ స్టాండ్ ప్లేట్లను నూనెతో లేదా నెయ్యితో గ్రీజు చేయాలి. ఇడ్లీ స్టాండ్ పాత్రలో తగినంత నీరు పోసి వేడి చేయాలి. -ఇడ్లీ ప్లేట్లలో పిండిని స్పూన్‌తో వేయాలి. ప్లేట్లలో పిండిని మరీ నిండుగా వేయకూడదు, ఎందుకంటే అవి ఉడికేటప్పుడు ఉబ్బుతాయి. -పిండి నింపిన ఇడ్లీ ప్లేట్లను ఇడ్లీ స్టాండ్‌లో అమర్చి, స్టాండ్‌ను ఇడ్లీ పాత్రలోఉంచాలి.మూత పెట్టి మీడియం మంట మీద 10-15 నిమిషాలు ఆవిరిలో ఉడికించాలి. -ఇడ్లీలు ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, 2-3 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత ఇడ్లీ స్టాండ్‌ను బయటకు తీసి ఒక స్పూన్ లేదా చాకు సహాయంతో ఇడ్లీలను జాగ్రత్తగా తీయాలి. -వేడి వేడి జొన్న ఇడ్లీలను పల్లి చట్నీ, కొబ్బరిచట్నీ,సాంబార్ లేదా మీకు ఇష్టమైన ఏదైనా చట్నీ లేదా కూరతో ఆస్వాదించవచ్చు.

# సినిమా న్యూస్




## ముంబైలో రూ. 252 కోట్ల డ్రగ్స్ రాకెట్.. లిస్టులో బాలీవుడ్ హీరోయిన్ల పేర్లు?





ముంబై పోలీస్ వర్గాలు ఇప్పుడు ఒక భారీ డ్రగ్ రాకెట్ గుట్టు రట్టు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇది సుమారు రూ. 252 కోట్లకు పైగా విలువైన వ్యవహారమని, దీని మూలాలు అండర్‌వరల్డ్ వరకు పాకి ఉండవచ్చని కథనాలు వస్తున్నాయి. ఈ కేసు దర్యాప్తులో ఇప్పుడు కొందరి ప్రముఖుల పేర్లు కూడా వినిపిస్తుండటం బాలీవుడ్‌లో కలకలం రేపుతోంది. బాలీవుడ్ మీడియా రిపోర్ట్స్ ప్రకారం, ఈ డ్రగ్ రాకెట్‌కు సంబంధించి జరిగిన పార్టీలలో పలువురు సెలబ్రిటీలు పాల్గొన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ లిస్ట్‌లో స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్, ప్రముఖ డాన్సర్ నోరా ఫతేహి పేర్లు ఉన్నట్లు జాతీయ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు శ్రద్ధా సోదరుడు సిద్ధాంత్ కపూర్, సోషల్ మీడియా స్టార్ ఓర్రీ, దర్శకులు అబ్బాస్ మస్తాన్, రాజకీయ నాయకుడి కుమారుడు జీషాన్ సిద్దిఖీ పేర్లు కూడా నార్త్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఈ రాకెట్‌కు సంబంధించి ముంబై, దుబాయ్‌లలో భారీ పార్టీలు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పార్టీలను మహమ్మద్ సలీం సుహైల్ షేక్ అనే వ్యక్తి నిర్వహించినట్లు సమాచారం. ఇతను అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు సలీం డోలాకు అత్యంత సన్నిహితుడని రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఈ కేసులో మరో కీలకమైన కోణం కూడా వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. దావూద్ ఇబ్రహీం సోదరి హసీనా పార్కర్ కుమారుడు అలిష్ పార్కర్ కూడా ఈ పార్టీలకు హాజరైనట్లు వార్తలు వస్తున్నాయి. సరిగ్గా ఇక్కడే శ్రద్ధా కపూర్ పేరు బలంగా వినిపించడానికి మరో కారణం కూడా ఉంది. గతంలో హసీనా పార్కర్ బయోపిక్‌లో శ్రద్ధా కపూరే ప్రధాన పాత్ర పోషించడం గమనార్హం. అయితే, ఈ వార్తలు బయటకు వచ్చిన వెంటనే నటి నోరా ఫతేహి తీవ్రంగా స్పందించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా ఈ ఆరోపణలన్నింటినీ ఖండించారు. ఈ కథనాల్లో ఎలాంటి నిజం లేదని, తన పేరును అనవసరంగా ఈ వివాదంలోకి లాగుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతానికి, ఈ కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని అధికారులు చెబుతున్నట్లు సమాచారం. ఇప్పుడే పేర్లను ధృవీకరించలేమని, అయితే అవసరాన్ని బట్టి, ఆరోపణలు ఎదుర్కొంటున్న సెలబ్రిటీలను విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, ఈ ప్రచారంలో నిజమెంత అనేది తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే.

## కత్రినతో డేటింగుకి ముందు తెరవెనక కథ



కొన్ని పరిచయాలు గమ్మత్తుగా మొదలవుతాయి. ఆ తర్వాత అవి పెనవేసుకుపోయే బంధాలుగా మారతాయి. ముందు ప్రేమ పుట్టుకు వస్తుంది. ఆ తర్వాత మోహమో వ్యామోహమో మొత్తానికి ఆ ఇద్దరినీ కలుపుతుంది. చివరికి పెళ్లితో ప్రేమకథ సుఖాంతం అవుతుంది.. ఆ తర్వాత పిల్లలు కెరీర్ సాగే జీవితం ఇదంతా మామూలు విషయమే. ఇప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినతో పరిచయం ఎలా మొదలైందో చెప్పుకొచ్చాడు విక్కీ కౌశల్. ప్రారంభం ఓ అవార్డుల కార్యక్రమంలో వేదికపై కత్రిన పరిచయం అయింది. ఇద్దరూ కలిసి చిక్నీ చమేలి! కి ఆడిపాడారు. ఆ తర్వాత తెరవెనక్కి వెళ్లగానే హోస్ట్ సునీల్ గ్రోవర్ తనకు కత్రినను పరిచయం చేసాడని విక్కీ చెప్పాడు. తరువాత వారు మళ్ళీ ఒక అవార్డు షోలో కలిశారు. సరదాగా సాగిపోయే అవార్డుల కార్యక్రమంలో హాస్యంలో భాగంగా విక్కీ వేదికపై కత్రినాకు ప్రపోజ్ చేశాడు. కత్రినా తనకంటే పెద్ద స్టార్ అవుతుందని విక్కీ కౌశల్ చెప్పాడు. నేను అవార్డు షోలో కలిసినప్పుడు తను షోను ఎలా హోస్ట్ చేయాలో చెప్పింది. అయితే అప్పటికే షో ముగిసింది. నేను చివరికి గుడ్ నైట్ చెప్పాను..! అని నాటి సంఘటనను గుర్తు చేసుకున్నాడు. అలాగే మొదటిసారి తనను హాయ్ కత్రిన అని పిలిచాను... తను కూడా హాయ్ విక్కీ అని పిలిచింది. ఆ తర్వాత ప్రేక్షకులను పట్టించుకోకుండా అవార్డుల షోను ఎలా హోస్ట్ చేయాలో నేర్పింది. కానీ అప్పటికే షోను పూర్తి చేసాను అన్నాడు. రెండవ అవార్డు షో సమయంలో కత్రినాను %--%విక్కీ లాంటి మంచి వ్యక్తిని నువ్వు ఎందుకు పెళ్లి చేసుకోకూడదు?%--% అని అడిగాను. ఆ సమయానికి మేం డేటింగులో లేము.. నిజం ఏమిటంటే ఆ షోలో అది వేదికపై ఒక హాస్యం.. ఏ హీరోయిన్ వచ్చినా, నేను వారిని ఈ ప్రశ్న అడగాల్సి వచ్చింది. కాబట్టి షో జరిగిన ఆ రాత్రి నేను కత్రినాను అడగలేదు.. నేను చాలా మంది నటీమణులను అదే ప్రశ్న అడిగాను.. కానీ నేను, కత్రినా ఉన్న క్లిప్ మాత్రమే వైరల్ అయింది! అని విక్కీ కౌశల్ తెలిపాడు. చివరికి కత్రిన- విక్కీ కలిసి నటించారు. డేటింగ్ కూడా మొదలైంది. 9 డిసెంబర్ 2021న వివాహం చేసుకున్నారు. 7నవంబర్ 2025న ఈ జంట తమ మొదటి బిడ్డకు జన్మనిచ్చారు. కత్రిన- విక్కీ అన్యోన్య దాంపత్యం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది.

## అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!



అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. ‘కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు.

జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పుముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్థమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. ‘ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. ‘నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు.రేసులో ఇంకా వెనుకబడే: అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను’ అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన ‘జటాధర’ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.

## ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్..



సోషల్ మీడియా ప్రభావం ఈ రోజుల్లో ఎక్కువగా ఉండటం వలన ఎవరు ఎప్పుడు ఎలా ఫేమస్ అవుతున్నారో ఎవరు ఊహించలేరు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో కొన్ని వీడియోస్ చూస్తున్నప్పుడు చాలా ఫన్నీగా కనిపిస్తాయి. అయితే ఆ వీడియోని చూసినప్పుడు చాలామంది ముందు నవ్వుకోవడం మొదలుపెడతారు. ఈ ప్రాసెస్లో కొంతమంది కామెంట్ కూడా చేస్తారు. అలా కామెంట్ చేయడం వలన ఆ వీడియోకి రీచ్ ఎక్కువగా వెళ్లి ఇంకో పదిమందికి కనిపిస్తుంది. మొత్తానికి ఏ అడ్రస్ లేని వాళ్ళు కూడా నేడు సెలబ్రిటీస్ అయిపోతున్నారు. అలానే సెలబ్రిటీస్ గా కొన్ని సినిమాలు చేసిన వాళ్లు కూడా ఇప్పుడిప్పుడు ఫేమస్ అవుతున్నారు. ఎప్పటినుంచో ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలు చేస్తూ కొంతమేరకు గుర్తింపు సాధించుకున్న వాళ్లు కూడా ఈ మధ్య విపరీతమైన గుర్తింపు దక్కించుకున్నారు. కారణం లేకుండానే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. అలా రీసెంట్ టైమ్స్ లో వైరల్ అయ్యారు మరాఠీ నటి గిరిజ ఓక్. గిరిజ ఓక్ సోషల్ మీడియా షేక్ మరాఠీ నటి గిరిజ ఓక్ చాలా సినిమాల్లో కనిపించారు. అయితే ఆ సినిమాలేవి కూడా గిరిజ ఓక్ కు విపరీతమైన గుర్తింపును తీసుకురాలేదు. అమీర్ ఖాన్ నటించిన తారా జమీన్ పర్ సినిమాలో కూడా ఈవిడ నటించారు. ఇక రీసెంట్ టైమ్స్ లో గిరిజ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గిరిజ వీడియో వైరల్ అవుతుంది అని బహుశా ఊహించుకోవడం ఉండదు. ఏకంగా గిరిజ కూడా ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రముఖ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన టీచర్ గురించి ఒక ఫన్నీ సంఘటనను షేర్ చేసింది. అలా షేర్ చేయటం అనేది బహుశా ఎవరికంటోపడి వీడియోను షేర్ చేయడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఈవిడ ఎవరు అని వెతుక్కుని మరి ఫోటోలు డౌన్లోడ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అక్కడితో సోషల్ మీడియానే ఈమె ఫోటోలు , వీడియోలు షేక్ చేస్తున్నాయి.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్ గిరిజ ఎన్నో సినిమాలు చేశారు. అలానే తెలుగు నటుడు సందీప్ కిషన్ కీలక పాత్రలో నటించిన షోర్ ఇన్ ది సిటీ వంటి సినిమాలోనూ నటించింది. ఈ సినిమాలో సందీప్ కిషన్ తో ఈవిడకి ఒక లిప్ లాక్ సీన్ కూడా ఉంటుంది. ఇది కంటపడిన తర్వాత తెలుగు యువత ట్విట్టర్ లో దీనిని హైలెట్ చేయడం కూడా మొదలుపెట్టారు. అట్లీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ జవాన్ లో కూడా కీలక పాత్రలో కనిపించారు. వెండితెరకే కాకుండా, బుల్లితెరపైనా గిరిజా కనిపిస్తూ తనకంటూ కొంతమంది అభిమానులను సొంతం చేసుకున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com